మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# ఈ తపాలకు మోక్షం ఎన్నడో...!

**50 ఏళ్లుగా కిరాయి భవనంలోనే కొనసాగుతున్న తపాలా**

**కిరాయి పెట్టుబడి లక్షల రూపాయలు**

**గోపాలపేట, జనవరి 28, ప్రభాతవార్త :** 50 ఏళ్లుగా తపాల కార్యాలయం కిరాయి భవనాల్లోనే కొనసాగుతుంది. 1963 లో గోపాలపేటలో సొంత భవనంలో ఈ తపాలా కార్యాలయం కొనసాగుతూ ఉండేది. అట్టి భవనం శిథిలావస్థకు చేరి కూలిపోవడంతో నాటి నుంచి నేటి వరకు రూ.300 నుంచి నేటికీ 3000 చొప్పున లక్షల కిరాయి కడుతూ కిరాయి భవనాల్లోనే ఈ తపాలా కార్యాలయం విధులు నిర్వహిస్తున్నారు. ఈ తపాల కార్యాలయానికి బ్రాంచ్‌లు 19 ఉన్నాయి. ఈ కార్యాలయం కిందనే ప్రతిరోజు సబ్ బ్రాంచ్‌లు పనిచేస్తున్నా యి. గోపాలపేట పోస్ట్ ఆఫీస్ కింద ఉన్న 19సబ్ బ్రాంచ్‌లు. పోలికపాడు పామిరెడ్డిపల్లి చిమున గుంటపల్లి చిట్యాల తాడిపడితే తిరుమలపురం ఏదుట్ల కేశం పేట చెన్నారం ఏదుల రేమోదుల మాస్పల్లి సింగోటం ముదిరెడ్డిపల్లి నాగులపల్లి రాజాపూర్ కదిరపాడు, గ్రామల్లో సబ్ పోస్ట్ ఆఫీస్ విధులు నిర్వహిస్తున్నాయి. 19 బ్రాంచ్ లకు అనుసంధాంగా ఉన్న పోస్ట్ ఆఫీస్ కార్యాలయానికి సొంత భవనం లేకపోయింది. ఇన్నేళ్ల తర్వాత సొంత స్థలంలోనే సొంత నిధులు 23 లక్షలతో గ్రామ నడిబొడ్డున అందంగా పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని నిర్మించి ఐదు నెలలు కావస్తుంది. ఇన్నేళ్ల తర్వాత పోస్ట్ ఆఫీస్ కు కళ నెరవేరింది. ఎందుకు కొత్త భవనంలోకి రావడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా పోస్ట్ ఆఫీస్ బాధ్యత తపాల కార్యాలయ అధికారులకు ఎంతైనా ఉంది.



గోపాలపేటలో నూతనంగా నిర్మించిన పోస్ట్ ఆఫీస్



పస్తుతం కిరాయి భవనంలో కొనసాగుతున్న పోస్ట్ ఆఫీస్ కార్యాలయం

# మహనీయుల బాటలో నడవాలి..


**ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి**

**బిజినేపల్లి, జనవరి28 ప్రభాతవార్త:** మహనీయులు కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వారిబాటలో నడిచి గ్రామ స్వరాజ్యాలను సాధించుకుందామని ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి కోరారు. శాయన్‌పల్లి గ్రామంలో 16 లక్షలతో నూతనంగా నిర్మించిన సావిత్రిబాయి జ్యోతిబాపూలే డా.బిఆర్ అంబేద్కర్ గ్రామ సచివాలయం పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే రాజేష్ మాట్లాడుతూ గ్రామఅభివృద్ధి కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఇందిరమ్మ రాజ్యం ఇచ్చే ప్రతి పథకాన్ని పేదవాడికి అందే విధంగా కృషి చేస్తానని చెప్పారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అప్పుడే గ్రామాలు అభివృద్ధివైపు అడుగులు వేయగలుగుతాయని చెప్పారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు, పల్లెలు అభివృద్ధి సాధిస్తే దేశం, రాష్ట్రం అభ్యున్నతి సాధిస్తుందన్నారు. గ్రామ స్వరాజ్యమే నా ఆశయం అని జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయపడ్డారని ఆయన ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోతుందని చెప్పారు. మహనీయులు ఆశించిన మేరకు పాలన సాగుతోంది. ప్రభుత్వ సేవలను ప్రజల చెంతకే తీసుకువెళ్లేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ఉండేలా చూస్తామని చెప్పారు. మహాత్ముడు కన్న కలలకు ప్రతిరూపాలుగా గ్రామ పంచాయతీలుగా ఆవిర్భవించాయి. గ్రామ స్వరాజ్యాన్ని ప్రజలకు చేరువ చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం గ్రామ పంచాయతీలను తీసుకువచ్చిందన్నారు. సర్పంచ్ మస్కూరిఅవంతి శంకర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణ డా.బిఆర్అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అట్టడుగువర్గాలకు సైతం సంక్షేమపథకాలు అందుతున్నాయి. ప్రజల జీవన విధానంలో మార్పులు, స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు, సామాజిక భద్రతతో కాంగ్రెస్‌ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆశిస్తున్నానని చెప్పారు. ఎమ్మెల్యేను గ్రామపంచాయతీ తరపున ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి తూమ్ హరిచరణ్‌రెడ్డి, ఎంపిడిఓ కృష్ణయ్య, ఎంపిడిఓ రాములునాయక్, పిఏసిఎస్ మాజీచైర్మన్ వెంకట్‌స్వామి, దస్తగిరి, సర్పంచ్‌లు సుదర్శన్‌గౌడ్, అమృతరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య, నగేష్, మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# శంకర్‌దాదా.. ఆర్‌ఎంపీలు..!





గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరలో ఉండదు కాబట్టి పేద ప్రజలకు ప్రాథమిక చికిత్స అందించేందుకు గాను ఆర్‌ఎంపీలు వైద్యం అందించి దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలి. ఇలా చేస్తే తమకు ఏమి మిగిలదని కొంతమంది ఆర్‌ఎంపీలు ప్రైవేట్ ఆసుపత్రిలు ఇచ్చే కమిషన్లకు ఆశపడి రెఫర్లు చేస్తూ డబ్బులను పోగు చేసుకుంటున్నారు. అయ్యా ఒళ్లంతా నొప్పులు ఏం తినబుద్ది అవుతలేదు పానం మొత్తం ఎట్లనో అవుతుంది ఏమైనా గోలి ఇస్తావా లేక సూదిమందు ఇస్తావు అంటూ గ్రామీణ, పట్టణ ప్రాంతంలో ఉన్న అమాయక ప్రజలు దగ్గరలోని ఆర్‌ఎంపీల దగ్గరికి వెళ్లడం సహజంగా మారింది. అక్కడున్న ఆర్‌ఎంపీలు అయితే సాధారణంగా ప్రజలు చెప్పిన మాటలు విన్న తరువాత ప్రాథమిక చికిత్స అందించే తక్కువ కాకపోతే పూర్తి వివరాలను తీసుకుని దగ్గరలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్, వైద్యులకు వివరాలను తెలపాలి. రోగి ఆరోగ్య పరిస్థితి ఇలా ఉందని అని పూర్తి సమాచారాన్ని అందించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రికి పంపాలి. ఇలా కేవలం కొంతమంది ఆర్‌ఎంపీలు మాత్రమే ఇస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 350 పైగా ఆర్‌ఎంపీలు ఉన్నారని వైద్య శాఖ అధికారులు తెలిపారు.

**వనపర్తి ప్రతినిధి, జనవరి 28, ప్రభాతవార్త :**

- ప్రథమ చికిత్స కేంద్రాలా ప్రయోగశాలలా..
- పేరుకు ఆర్‌ఎంపీ చేసేది ఎంబిబిఎస్ వైద్యం..
- రోగులను రెఫర్ చేస్తే కమీషన్లు ?
- గర్భనిర్ధారణ పరీక్షలు సైతం చేయిస్తున్న వైనం..
- నిద్రావస్థలో వైద్య,ఆరోగ్య శాఖ

గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరలో ఉండదు కాబట్టి పేద ప్రజలకు ప్రాథమిక చికిత్స అందించేందుకు గాను ఆర్‌ఎంపీలు వైద్యం అందించి దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలి. ఇలా చేస్తే తమకు ఏమి మిగిలదని కొంతమంది ఆర్‌ఎంపీలు ప్రైవేట్ ఆసుపత్రిలు ఇచ్చే కమిషన్లకు ఆశపడి రెఫర్లు చేస్తూ డబ్బులను పోగు చేసుకుంటున్నారు. అయ్యా ఒళ్లంతా నొప్పులు ఏం తినబుద్ది అవుతలేదు పానం మొత్తం ఎట్లనో అవుతుంది ఏమైనా గోలి ఇస్తావా లేక సూదిమందు ఇస్తావు అంటూ గ్రామీణ, పట్టణ ప్రాంతంలో ఉన్న అమాయక ప్రజలు దగ్గరలోని ఆర్‌ఎంపీల దగ్గరికి వెళ్లడం సహజంగా మారింది. అక్కడున్న ఆర్‌ఎంపీలు అయితే సాధారణంగా ప్రజలు చెప్పిన మాటలు విన్న తరువాత ప్రాథమిక చికిత్స అందించే తక్కువ కాకపోతే పూర్తి వివరాలను తీసుకుని దగ్గరలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్, వైద్యులకు వివరాలను తెలపాలి. రోగి ఆరోగ్య పరిస్థితి ఇలా ఉందని అని పూర్తి సమాచారాన్ని అందించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రికి పంపాలి. ఇలా కేవలం కొంతమంది ఆర్‌ఎంపీలు మాత్రమే ఇస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 350 పైగా ఆర్‌ఎంపీలు ఉన్నారని వైద్య శాఖ అధికారులు తెలిపారు.

**నిబంధనలు గాలికి..**

ఆర్‌ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలనే నిబంధనలు ఉన్నాయి. రోగి సమస్య పెద్దదిగా ఉంటే అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయాలి. కాని నిబంధనలను పక్కన పెట్టి ప్రిస్క్రిప్షన్ ప్యాడ్స్ ముందు పెట్టుకుని మందులు, ల్యాబ్ టెస్ట్, స్కానింగ్‌లో రాస్తున్నారు. అంతటితో ఆగకుండా వారి రూమ్స్‌లో బెడ్స్ వేసి సెలైన్స్ పెట్టడం, యాంటి బయాటిక్ ఇంజెక్షన్లు డైరెక్ట్‌గా ఇవ్వడంలాంటివి చేస్తున్నారు. రోగి పరిస్థితిని బట్టి సలైన్ అవసరమా లేదా ఆలోచించిన సలైన్ పెడుతున్నారు. రోగికి యాంటిబయాటిక్ ఇంజెక్షన్లు పేషెంట్లకు ఇవ్వాలంటే ఎంబిబిఎస్ వైద్యులు ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తారు కాని కొంతమంది ఆర్‌ఎంపీలు మాత్రం అవేమి ఆలోచించకుండా వారి దగ్గరకు వచ్చిన పేషెంట్లకు ఇంజెక్షన్లు సలైన్ ఎక్కిస్తూ ఒక ఇంజెక్షన్‌కు సలైన్లకు ఒక్కో రేట్ చొప్పున వసూలు చేస్తున్నారు.

**రెఫర్ చేస్తే కమీషన్లు**

కొంతమంది ఆర్‌ఎంపీలకు పెద్ద ఆసుపత్రులకు రెఫర్లు చేస్తే అక్కడ అయిన బిల్లులు, టెస్టులను బట్టి కమిషన్లు తీసుకుంటున్నారని బహిరంగంగా వినిపిస్తున్నాయి. కేవలం ప్రథమ చికిత్సకే పరిమితం కావాల్సిన ఆర్‌ఎంపీల్లో కొంతమంది ఆర్‌ఎంపీలు వైద్యుల అవతారమెత్తి వచ్చిరాని వైద్యం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. చిన్న గాయమైతే కట్టు కట్టడం, జ్వరం వస్తే పారాసిటమాల్ టాబ్లెట్ ఇవ్వడం వరకే ఆర్‌ఎంపీలు పరిమితం కావాలి. కాని స్టెత్ మెడలో వేసుకుని రోగులను పరీక్షిస్తున్నారు. క్లినిక్‌కు వచ్చిన పేషెంట్‌కు రెండు రోజులు వీరే చికిత్స చేస్తున్నారు. అనంతరం తగ్గలేదు పెద్ద ఆసుపత్రులకు వెళ్లండి తెలిసిన ఆసుపత్రి ఉంది అంతా నేనే చూసుకుంటా అని చెప్పి రోగులను మభ్యపెట్టి ప్రైవేట్ హాస్పిటల్‌కు రెఫర్ చేస్తున్నారు. అక్కడికి వెళ్లిన అనంతరం పేషెంట్ అడ్మిట్ అయ్యి డిశ్చార్జ్ అయ్యే వరకు అయిన ఆసుపత్రిలో ల్యాబ్, స్కానింగ్ బిల్లులో దాదాపు 30శాతం చొప్పున డాక్టర్ వద్ద నుంచి దండుకుంటున్నారన్న విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి.

**ప్రైవేట్ యాజమాన్యాలతో కుమ్మక్కు**

కొంతమంది ఆర్‌ఎంపీలతో పెద్ద పెద్ద ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు కమీషన్ల పేరుతో, నగదు, టూర్‌లు ఇలా ఆశచూపి పేషెంట్స్‌ను తమ ఆసుపత్రికి తరలించేకు నేలా ప్రయత్నం చేస్తున్నారు. డబ్బు సంపాదించాలన్న కోరికతో ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న కొందరు ఆర్‌ఎంపీలు పెద్ద ఆసుపత్రిల నిర్వాహకులతో చేతులు కలిపి వారి క్లినిక్‌కు వచ్చిన పేషెంట్స్ రాగానే మాయమాటలతో మభ్యపెట్టి తెలిసిన డాక్టర్ , పెద్ద ఆసుపత్రి ఉందని, ఫీజ్ విషయంలో నేను మాట్లాడుతాను అనే మాయమాటలు చెప్పి వారిని పెద్ద పెద్ద ప్రవేట్ ఆసుపత్రులకు అడ్మిట్ చేయిస్తున్నారు.

**యథేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు**

మరి కొంతమంది ఆర్‌ఎంపీలు ఇంకో అడుగు ముందుకు వేస్తూ వల్ల వద్దకు వచ్చిన అమాయకులైన గ్రామీణ, పట్టణ ప్రాంత గర్భిణీల మహిళలు ఆర్థిక పరిస్థితి తెలుసుకుని నీకు పుట్టబోయేది ఎవరు అని తెలుసుకోవాలంటే కొంత ఖర్చు అవుతుంది. కర్నూల్‌లో మాకు తెలిసిన ప్రవేట్ ఆసుపత్రి ఉంది అందులో చెబుతారు చూయించుకో మగపిల్లాడు అయితే పెట్టుకో ఆడపిల్ల అయితే తీసేయాలంటే కూడా తీసేస్తారని చెప్పి లింగ నిర్ధారణ పరీక్షలను చేయిస్తూ అబార్షన్ సైతం చేయిస్తున్నట్లు బహిరంగంగా ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

**అర్హతకు మించి చికిత్స చేస్తే చర్యలు తప్పవు..**



అర్హతకు మించి ఆర్‌ఎంపీలు ఎవరైనా చికిత్సలు అందిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. గాయాలతో వచ్చిన వ్యక్తికి కట్టు కట్టి ప్రభుత్వ ఆసుపత్రికి పంపడం. జ్వరం ఇతర కారణాలతో వచ్చిన వారికి టాబ్లెట్స్ ఇవ్వడం వరకే ఆర్‌ఎంపీలకు అర్హత . ప్రభుత్వాలు సూచించిన నిబంధ నల ప్రకారమే ఆర్‌ఎంపీలు వైద్యాన్ని అందించాలి నిబంధ నలకు మించి వైద్యాన్ని అందించినట్లయితే చట్టపరమైన చర్యలను వైద్య శాఖ తీసుకుంటుంది.

– శ్రీనివాసులు,
అదనపు జిల్లా వైద్యాధికారి, వనపర్తి

# ఇష్టానుసారంగా పనులు..!

**నాసిరకమైన మెటీరియల్... వరద తాకిడికి కొట్టుకుపోయే అవకాశం ఉంది...**

**ఉప్పునుంతల, జనవరి 28 ప్రభాతవార్త :** ఉప్పునుంతల నుంచి వంగూరు మండలాలకు కలుపుతూ డబుల్ రోడ్డు ఇటీవల వేశారు. రోడ్డువేసే ముందు కల్వర్టు నిర్మాణం చేపట్టి రోడ్డు పనులు చేపట్టాల్సింది. ప్రస్తుతం ఉప్పునుంతల నుంచి గట్టుకాడిపల్లి వెళ్లే మార్గంలో కల్వర్టు నిర్మాణాలు చేపట్టారు. పూర్తిగా నాసిరకమైన మెటీరియల్ వాడుతూ, తూతూ మంత్రంగా కల్వర్టు నిర్మాణాలు చేపడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఉప్పునుంతల మండల కేంద్రానికి కూతవెట్టు దూరాన నిర్మిస్తున్న కల్వర్టు భవిష్యత్తులో ఎప్పుడు భారీ వర్షాలు వచ్చినా కల్వర్టు ధ్వంసం కావడం ఖాయమని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న కల్వర్టు వరద తాకిడి అధికంగా ఉండే ప్రాంతం కావడంతో ఆర్‌సిసి స్లాబ్ వేస్తే ధ్వంసం కాకుండా ఉండే అవకాశాలు ఉన్నాయి. ఆర్అండబి అధికారుల నిర్లక్ష్య సూచనల మేరకు సదరు కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేపట్టడంతో ఈ కల్వర్టు నుంచి భారీగా వరదనీరు పొంగి పొర్లినప్పుడు ధ్వంసం కావడం మెరుగ్గా కనిపిస్తున్నాయి. వాటర్ క్యూరింగ్ లేకపోవడం, నాణ్యత గల మెటీరియల్ వాడడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇంత నాసిరకంగా పనులు చేపడుతున్నప్పటికి కనీసం స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుని పనులు నాణ్యతగా చేసే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కల్వర్టు పైభాగం నుంచి వరద తాకిడి అధికంగా వచ్చే మార్గం కావడంతో పైపులు వేసి నాసిరకంగా పనులు చేస్తుండడంతో తొందరగా దెబ్బతినే అవకాశాలు అధికంగా ఉన్నాయి. సదరు కాంట్రాక్టర్ ఇంత నిర్లక్ష్యంతో పనులు చేపడుతుంటే స్థానిక అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా అచ్చంపేట నుంచి ముఖ్యమంత్రి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ఇంత నిర్లక్ష్యంగా, నాసిరకంగా పనులు చేపడుతున్నప్పటికి స్పందించకపోవడం పట్ల పలువురు ప్రజాప్రతినిధుల పట్ల స్థానిక ఆర్అండ్‌బి శాఖ అధికారుల పట్ల దుమ్మెత్తి పోస్తున్నారు. కల్వర్టు నిర్మాణం చేపడుతున్న ఈ మార్గం గుండా వెళ్తున్న ఇతరత్రా ప్రాంతల వాసులు, మండల ప్రజలు ఛీ కొడుతున్నారు. ఇంత నాసిరకంగా పనులు చేపడుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదని వాహన చోదకులు వాపోతున్నారు. కళ్ళు మూసుకుని పిల్లి పాలు తాగినట్లు ఉన్నప్పటికి పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమనాలకు తావిస్తున్నాయి. ఇప్పటికైనా అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ ప్రత్యేక చర్యలు తీసుకొని నాసిరకం పనులు జరగకుండా నాణ్యమైన మెటీరియల్ వాడుతూ నాణ్యతగా నిర్మించే విధంగా సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇదేవిధంగా నిర్మాణ పనులు పూర్తిచేస్తే మాత్రం వర్షాకాలంలో ఈ కల్వర్టు దెబ్బతినే ప్రమాదం అధికంగా ఉంది తస్మాత్ జాగ్రత్త.



ఉప్పునుంతల సమీపంలో కల్వర్టు నిర్మాణ పనులు



సిమెంటు లేకుండా కంకర, క్రషర్ మట్టి మిక్స్ చేస్తున్న మిల్లర్లు



వాటర్ క్యూరింగ్ లేకపోవడంతో పగుళ్లు ఇచ్చిన కల్వర్టు ప్రహరీగోడ



క్రషర్ మట్టిలో కలిపిన కంకర

# రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం చేయాలి..

**డా.బి.ఆర్.అంబేద్కర్ త్యాగాలు విలువైనవి**

**ఆధిపత్య పార్టీలకు ఓట్లు అమ్ముకోవద్దని పిలుపు**

**సాతర్లలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**

**ఇటిక్యాల జనవరి 28 ప్రభాతవార్త:** బహుజన రాజ్యాధికారంకోసమే అందరం కలిసి పోరాటం చేయాలని అంబేద్కర్ తీసుకొచ్చిన ఓటుహక్కును ఆధిపత్యపార్టీలకు అమ్ముకోవద్దని తల్లిదండ్రులు తమపిల్లలను ఉన్నతస్థాయిలో చదివించాలని సాతర్లలో ఇంత గొప్పస్థాయిలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేయడం అభినందనీ యమని బిఎస్పిపార్టీ రాష్ట్రఅధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సాతర్లగ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ నూతనవిగ్రహాన్ని బిఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కు మార్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా చుట్టుపక్కలగ్రామాలనుండి హాజరైన ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యధికారమే అంతిమలక్ష్యంగా బహుజనులు రాజకీయ పోరాటానికి సిద్దం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బహుజన మహనీయులు విగ్రహాలతో పాటు, బహుజనవాదం బలమైన శక్తిగామారి, రాజకీయ ఉద్యమంగా మారితేనే బహుజనులకు తల రాతలు మారతాయన్న ఆయన ఆదిశగా రాజకీయంగా పోరాటాన్ని ఉధృతం చేయాలన్నారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా బిసి, ఎస్సీ, మైనార్టీ అగ్రకుల పేదల అభివృద్ధికోసం బీఎస్పీ నిరంతరం పోరాడుతుందన్నారు. ఎన్నో చూసానని ఇలాంటి డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సాతర్ల గ్రామంలో ఆవిష్కరించడం ఎక్కడ చూడలేదన్నారు. ఈసమావేశంలో బీఎస్పీ జిల్లాఅధ్యక్షుడు ఎం.సి కేశవరావు, గ్రామ సర్పంచు జయచంద్రారెడ్డి, ఎం. జి.కృష్ణ, పృథ్వీరాజ్, గద్వాల ఇంచార్జి, అతికూర రెహమాన్, మధుగౌడ్, తిరుపాల్, రవిచంద్ర , శారద, ఎంపీటీసీ లత, చంద్రగౌడ్, మాజీ సర్పం చు వెంకటన్న గౌడ్, ఉపసర్పంచు రామన్న, యు వరాజు, సర్పంచు మల్లన్న, దానం దామోదర్‌రెడ్డి, వీరారెడ్డి, శ్రీకాంత్, చుట్టు పక్కల గ్రామాల నుండి బీఎస్పీనాయకులు, ప్రజలు వందలాది మంది పాల్గొన్నారు.



డా.బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



సాతర్ల సమావేశంలో ఆవిష్కరణకు హాజరైన ప్రజలు

# పాలమూరు విభాగ్‌స్థాయి ఖేల్‌కూద్ ఆటల పోటీల్లో విశేష ప్రతిభ కనబర్చిన మక్తల్ శిశుమందిర్ విద్యార్థులు..

**ఆటల వలన విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి**

**విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా పనిచేస్తున్న శిశుమందిరాల కృషి అభినందనీయం**

**పాలమూరు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతకుమార్**

**మక్తల్, జనవరి 28 ప్రభాతవార్త :** శ్రీ సరస్వతి విద్యాపీఠం తెలంగాణ ఆధ్వర్యంలో నారాయణపేటలో నిర్వహించిన విభాగ్ స్థాయి ఖేల్‌కూద్ ఆటల పోటీల్లో శ్రీ సరస్వతి శిశుమందిర్ మక్తల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న 30 శిశు మందిరాల పాఠశాల విద్యార్థులు పాల్గొన్న విభాగ్‌స్థాయి ఆటల పోటీల్లో వరుసగా బాలురు, బాలికల కబడ్డీలో రెండింటిలో ప్రథమ స్థానంలో వ్యక్తిగత ఆటలైన లాంగ్ జంప్ హైజంప్, రన్నింగ్ అన్ని ఆటలలో కూడా కలసి 11 ప్రథమస్థాయి బహుమతులు పొందడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి బండారి శాంతకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో చురుగ్గా ఆటలలో పాల్గొన్నారని అభినందించారు. కేవలం చదువు మాత్రమే కాకుండా విద్యార్థులు ఆటల్లో కూడా రాణించాలని అప్పుడే సమగ్ర వికాసం అలవడుతందని అన్నారు. ఆటల ద్వారా ఆనందంతోపాటు క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని సంపూర్ణ ఆరోగ్యానికి ఆటలు సహాయపడుతాయని అన్నారు. విద్యారంగం అంటే కేవలం ర్యాంకుల కోసమని మార్కులు కాగితాలతో కుస్తీ పట్టడంగా మారిపోయిన నేటి విద్యా వ్యవస్థలో ఆటలను యోగా సదాచారం వంటి అంశాలను విద్యావిషయక అంశాలుగా చేర్చుకుని విద్యార్థుల సంపూర్ణ వికాసం కోసం కృషి చేస్తున్న శిశు మందిరాలను అభినందించి ఆదరించాల్సిన అవసరం సమాజానికి ఉన్నదని అన్నారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కోశాధికారి వాలీబాల్ అంతర్జాతీయ క్రీడాకారులు బండారి శాంతకుమార్ క్రీడలలో గెలుపొందిన అందరు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే ఆటల నిర్వహణ చేసిన వ్యాయామ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో విద్యాపీఠం జిల్లా అధ్యక్షుడు గోపన్‌బాయి బాలరాజు, కార్యదర్శి సీతారాములు, పిఈటి రమణ, వెంకటయ్య, పాఠశాలల ఆచార్యులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న బండారి శాంతకుమార్



విద్యార్థులతో బండారి శాంతకుమార్

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం:కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, జనవరి 28, ప్రభాతవార్త :** వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల జాతీయ సమ్మేళనం ఆదివారం వేడుకగా జరిగింది. వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు కాలేజీ లో చదివిన విద్యార్థులు కళాశాల ఆవరణలో నిర్వహించిన సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కాగా, ఈ కార్యక్రమానికి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పాలిటెక్నిక్ కాలేజీ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ డైరీని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ కళాశాల లో చదివిన వారు ప్రస్తుతం ఎంతో ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. తన స్నేహితుగు దూరిశెట్టి అనుదీప్ తండ్రి దూరిశెట్టి మనోహర్‌కు ఆ కళాశాలతో ఎంతో అనుబంధం ఉందని కలెక్టర్ గుర్తు చేసారు.





పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నాగర్‌కర్నూల్ జిల్లా ప్రముఖులు



సీఎం రేవంత్‌రెడ్డితో నాగర్‌కర్నూల్ జిల్లా ప్రముఖులు



సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛమందిస్తున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 28 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ఇటీ వల దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించు కొని వచ్చిన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లాకు చెం దిన పలువురు ప్రముఖులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశా రు. జిల్లాలోని వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూ పతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, వంగూరు మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, ములుగు తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, కాంట్రాక్టర్ శశిపాల్‌రెడ్డిలు సీఎంను కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సీఎంతో వారికున్న అనుబంధాలను నెమరు వేసుకున్నారు. కాగా సీఎం రేవంత్‌రెడ్డి గొప్ప పరిపాలనా దక్షుడుగా రాణించాలని వారు అకాంక్షించారు.

## మల్లురవికి శుభాకాంక్షలు వనపర్తి ఎమ్మెల్యే



**వనపర్తి టౌన్,జనవరి 28,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా ఎంపికై ఆదివారం ప్రమాణ స్వీకారం చేప ట్టిన మాజీ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి హార్దిక అభినందనలు తెలియజేశారు.ఆదివారం ఢిల్లీ కేంద్రంగా చేపట్టిన ప్రమాణ స్వీకరా కార్య క్రమానికి ప్రత్యేకంగా హాజరైన ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి నియోజకవర్గ అభివృ ద్ధి కోసం తనకు పూర్తిస్థాయిలో సాయ సహ కారాలు అందించాలని ఆయనను కోరారు.ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్ఛం,శాలువాతో సన్మా నించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుడి నిర్మాణానికి రూ.50 వేల విరాళం...



**గోపాలపేట,జనవరి 28,ప్రభాతవార్త :** గోపాలపేట మండలం పోలికపాడు గ్రామానికి చెందిన జెన్కోరిటైర్డ్ ఈ ఈ మందతిరుపతి రెడ్డి,50 వేల చెక్కును విరాళంగా అందజేశారు. గోపా లపేట మండలం పోలికపాడు జింకలు వీడు తండా తిరుమలయ్య గుట్టపై ఆ తండావాసు లు వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి విరాళాలు పోగు చేస్తున్నారు.తమ వంతు సహాయం అందించాలని మంద తిరుపతిరెడ్డి ని కోరారు.దీంతో స్పందించిన తిరుపతి ఇచ్చారు.కాకుండా గుడి నిర్మాణ దశలో మరింత సహాయ పడతానని గిరిజనులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పుల్కాపాడు గ్రామ సర్పంచ్ రజనీ రాజు,సూర్య నాయక్,గిరిజనులు తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ



**దేవరకద్ర,జనవరి 28 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో ఆదివారం పలు మృతుల కుటుం బాలను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సరామర్శించారు.లక్ష్మీపల్లిలో సర్పంచ్ కృ ష్ణారెడ్డి సోదరుడు చెన్నారెడ్డి ఇటీవల మృతి చెందారు.దీంతో ఈ విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే ఆల లక్ష్మీపల్లికి వచ్చి మృతు డి కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే దేవరకద్రలో ఇటీవల విలేకరి ఎల్లప్ప తల్లి గుంతకండ్ల రాజమ్మ మృతిచెందారు. దీంతో వారి కుటుంబసభ్యులను కూడ మా జీ ఎమ్మెల్యే పరామర్శించారు.మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్,దేవరకద్ర పీఏసిఎస్ అధ్యక్షుడు దోకూర్ నరేందర్‌రెడ్డి,నాయకులు కర్ణంరాజు,ఉప్పరిసత్యం,దొబ్బలి అంజనేయులు,యూత్‌నాయకులు యుగేందర్‌రెడ్డి,చల్మారెడ్డి, రాధాకృష్ణ,జకి తదితరులు పాల్గొన్నారు.

## బిసి కుల గణన సంతోషమైన నిర్ణయం

**వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు**

**వనపర్తి ప్రతినిధి,జనవరి 28,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర కుల గణన ప్రక్రియను చేపట్టాల నే బీసీల న్యాయమైన డిమాండ్ ను పెద్ద మనసుతో అర్థం చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి ధన్యవాదాలను వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.అన్ని కులాల అభివృద్ధికి కుల గణన అవసరమని,వెనుకబడిన తరగతుల (బీసీ)ల గణన ద్వారా సామాజిక,రాజకీయ మార్పులు వస్తాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో బిసి డిక్లరేషన్ లోనే ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బీసీ కుల గణన నీ నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు.మంత్రివర్గ ద్వారా ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి బీసీ కమిషన్ ద్వారా బీసీ కుల గణన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాలని.గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీల ఆర్థిక కోసం ఏనాడు పట్టించుకున్న పాపాన లేదు గత ప్రభుత్వాలు ప్రోత్సహించిన బీసీ కార్పొరేషన్ రుణాలను ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టింది అన్నారు.బిసి కులగనన ఇప్పటికే బీహార్ రాష్ట్రాల్లో కుల గణన పూర్తి చేశారు.ఆంధ్రప్రదేశ్ కూడా ప్రస్తుతం బీసీ కుల గణన కొనసాగుతుందని తెలిపారు.మూడో రాష్ట్రంగా తెలంగాణలోని బిసి కులగనన చేపట్టడం మంచి విషయమని సంతోషం వ్యక్తం చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం..



**కొత్తకోట,జనవరి 28,ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఎస్.రాములమ్మ (95) అనారోగ్యంతో మృతి చెందింది. విష యం తెలుసుకున్న జె.ఎస్.రాములు ఫౌండే షన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామ ర్శించి. పూలమాలతో కుటుంబ సభ్యులను పరామర్శిం చి.పూలమాలతో నివాళులర్పిం చారు. అనంతరం అంత్యక్రియల (శవ పేటి క) నిమిత్తం రెండు వేల ఐదు వందల రూ పాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జెఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వా హకులు దయా నందరాజు,మహిమరాజు,సతీష్ రాజు నాయకులు పి.ప్రశాంత్,అయ్యన్న,గాడిల ప్రశాంత్,కర్ణ కుమార్,నిక్సన్,ఆనందం,చంద్రశేఖర్,కండక్టర్ బాబు, సుజ్ఞానం,రాజు,కిరణ్, అమర్,జేమ్స్,చింటూ,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి చిన్నారెడ్డి



**అడ్డాకుల, జనవరి 28 ప్రభాతవార్త :** అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గౌని నరసింహారెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ తో తుదిశ్వాస విడిచారు. ఈ విషయ స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి,ఏఐసిసి కార్యదర్శి పిసిసి క్రమశిక్షణ కమిటి ఛైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి ఆదివారం మృతుని స్వగృహానికి వెళ్లి పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ని వాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదా ర్చి మనోధైర్యం కల్పించారు. వీరితోపాటు డిసిసి కార్యదర్శి జి.విజయ్‌మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాముల వెంకట్‌రెడ్డి, ఏలుసరి బాలయ్య, భీమన్న యాదవ్, స్థానిక ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, రాధిక, కె. కరుణాకర్‌రెడ్డి, ఎన్. భాస్కర్‌రెడ్డి, జి. రాజశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతమ్మకు ఘన సన్మానం

**కొత్తకోట,జనవరి 28,ప్రభాత వార్త :** మదనపురం తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తు న్న శాంతమ్మకు ఉత్తమ పురస్కార అవార్డు రావడంతో ఆదివారం కొత్తకోట పట్టణంలో వార్డెన్ బెనర్జీ ఆధ్వర్యంలో శాంతమ్మను శాలువతో ఘనంగా సన్మానించారు.వెళ్ళ తరబడి విధులు నిర్వ హిస్తున్న ఆమె సేవలను ప్రభుత్వం గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్,ఎస్పీ,వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగిందని అందుకు అభినందిస్తూ సన్మానం కార్యక్రమం నిర్వహించినట్లు బెనర్జీ తెలిపారు.నా విధులను గుర్తించి అవార్డు అందజేసిన జిల్లా కలెక్టర్,ఎస్పీ,ఎమ్మెల్యేకు అలాగే నాకు ఈ చిరు స న్మాన కార్యక్రమం నిర్వహించిన అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస న్న,ప్రవీణ్ కుమార్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# మన్యంకొండలో కన్నులపండువలా తిరుచ్చిసేవ..

### - అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి దర్శనం



మన్యంకొండలో స్వామివారి తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు



మన్యంకొండలో స్వామి వారికి హారతి ఇస్తున్న మధుసూధన్‌కుమార్

**దేవరకద్ర,జనవరి 28 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యం కొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్ర మాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థా నం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్మరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సంద ర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజల ను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చి సేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వా మివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుం డి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్య క్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసిం హ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సి బ్బంది శ్రీకాంత్,సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాన్ని ముదిరాజ్‌లకు కెటాయించాలి..

**-తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాజమూరి శ్రీనివాసులు డిమాండ్**



ముదిరాజ్ నాయకులతో రాజమూరి శ్రీనివాసులు

**దేవరకద్ర,జనవరి 28 ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాన్ని ముదిరాజ్‌లకు కెటాయించాలని తెలంగాణ దేవరకద్రకు చెంది న ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాజమూరి శ్రీనివాసులు డిమాండ్ చేశారు.దేవరకద్రలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.మహబూబ్‌నగర్ లో ఇటీవల నిర్వహించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ముఖ్యనాయకుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ ముదిరాజ్ అధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.అలాగే ముదిరాజ్‌లను బిసి డీ గ్రూపునుండి ఏ గ్రూపులోకి మార్చాలని కూడ డిమాండ్ చేస్తున్నామన్నారు. మహ బూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాన్ని ముదిరాజ్‌లకు కెటాయిస్తే తప్పక గెలిపించుక తీరు తామన్నారు.అలాగే ముదిరాజ్‌లకు కనీసం మూడు కార్పోరేషన్ చైర్మెన్ పదవులను కూడ ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్ద విజయ్‌కుమార్,జిల్లా నాయకులు రజనికాం త్,గోలీల శ్రీనివాస్,మైత్రి యాదయ్య,పటేల్ రాకేశ్,వె ంకటేశ్,రఘువీరవర్మ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 29 చలక్ కలెక్టరేట్ ముట్టడం జయప్రదం చేయండి..



విద్యార్థులతో మాట్లాడుతున్న మొగిలి

**కొత్తకోట,జనవరి28,ప్రభాతవార్త :** పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీమిక్స్ మెంట్ విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 29న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి పిలుపునిచ్చారు.ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కొత్తకోట మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తకోట మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల కళాశాలలో ప్రచార నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని.పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని,వనపర్తి జిల్లాలో నూతన వసతి గృహాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ మెనూ అందించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో కలిపి రూ.7.800 కోట్ల పెండింగ్లో స్కాలర్షిప్లు ఉన్నాయని బకాయిలను త్వరగా చెల్లించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.అదేవిధంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు సొంత వసతి గృహాలు లేక ఇబ్బంది పడుతున్నారని గత మూడు సంవత్సరాలుగా ట్యూషన్ ఫీజు రాణి కారణంగా విద్యార్థులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు.ప్రైవేట్ యాజమాన్యం కళాశాలలు మూసివేసి పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.డైట్ బిల్లులు సకాలంలో చెల్లించాలని కోరుతూ విద్యార్థుల సమస్యల పై చలో కలెక్టరేట్ కార్యక్రమానికి విద్యార్థులు తరలి రావడానికి ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థ యాజమాన్యాలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐటిఐ ఎస్ఎఫ్ఐ నూతన కళాశాల కమిటీ ప్రెసిడెంట్ రాజా వర్దన్,సెక్రెటరీ గోవర్దన్ గౌడ్ సూపర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటు బిసిలకు కేటాయించాలి

**అఖిల భారత రజక సంఘం జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్**



మాట్లాడుతున్న అచల భారత రజక సంఘం జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్

**బాలానగర్,జనవరి28 ప్రభాతవార్త:**మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటు ఖచ్చి తంగా బిసిలకు కేటాయించాలని అచల భారత రజక సంఘం జాతీయ కన్వీన ర్ నడిమింటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బాలానగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బిసిలకు అన్యాయం జరిగిందని, కనీసం పార్లమెంట్ ఎన్నికల్లో అయినా బిసిలకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని ఆయన అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి బిసిలు జెండాలు మోసేవా రిగానే ఉన్నారని, ఇప్పటివరకు 13 సార్లు పార్లమెంట్ ఎన్నికలు జరిగితే 10 సార్లు అగ్రవర్ణ కులాలకే సీట్లు కేటాయించారని, కేవలం మూడుసార్లు మాత్ర మే బిసిలకు కేటాయించారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఇప్పటికైనా బిసిలకు సీట్లు కేటాయించి న్యాయం చేయాలని ఆయన అన్నారు. దాదాపు ఇప్పుడున్న జనాభాలో 55 శాతం పైగా ఉన్న బిసిలకు మహబూబ్‌నగర్ పార్ల మెంట్ సీటు కేటాయించకుంటే, స్వతంత్ర అభ్యర్థిగా ఒక బిసి అభ్యర్థిన పోటీ చేయిస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి కురువ శ్రీనివాసులు, ఎడ్లబాబు, ముదిరాజ్ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు కంచనపల్లి చెన్నయ్య, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రజకసంఘం పట్టణ అధ్యక్షులు రాములు, పట్టణ సీనియర్ నాయకులు రవికు మార్, బాలానగర్ మండల అధ్యక్షులు శంకర్, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, కృష్ణయ్య, జంగయ్య, యాదయ్య పాల్గొన్నారు.

## నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నిక



నూతన యూత్ కాంగ్రెస్ నాయకులుగా ఎన్నికైన దృశ్యం

**మూసాపేట,జనవరి28 ప్రభాతవార్త:**మూసాపేట మండల పరిధిలోని సంకల మద్ది,తిమ్మాపూర్ గ్రామాల్లో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మికాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బూత్ యూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. సంకల్‌మద్ది గ్రామ 83వ బూత్ యూత్ ప్రెసిడెంట్‌గా సిద్దు ముదిరాజ్‌ను, వైస్ ప్రెసిడెంట్‌గా తిరుమల్, ప్రధా న కార్యదర్శిగా జి. రాములు, కోశాధికారి వాకిటి నరహరి, కార్యవర్గ సభ్యు లుగా ఈడిమండ్ల శివ,ఎండి జుబేర్,అజయ్,చరణ్,తిమ్మాపూర్‌శివ,మ నోహ ర్, మహేందర్, ఎండి సాదిక్, రాకేష్, మహేష్ తదితరులను ఎన్నుకున్నారు. అలాగే తిమ్మాపూర్ 73వ బూత్ ప్రెసిడెంట్‌గా హరిశంకర్‌గౌడ్‌ను ఎన్నుకున్నా రు.ఈసందర్భంగా మండలకాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్ మాట్లాడు తూ గత ఎన్నికల్లో ఏ విధంగా అయితే కష్టపడి మన దేవరకద్ర ఎమ్మెల్యేను గెలిపించుకున్నాము. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం యువకులు కష్టపడాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మూసాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్, మూసా పేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూదిరెడ్డి లక్ష్మికాంత్‌రెడ్డి,సురేష్,గొల్లరత్నయ్య, ఆయా గ్రామాల యువకులు పాల్గొన్నారు.

## ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు తీసుకున్న ఎస్సై వై.భాగ్యలక్ష్మిరెడ్డి,వసంత



మక్తల్ ఎస్‌హెచ్‌గా బాధ్యతలు స్వీకరించిన వై. భాగ్యలక్ష్మిరెడ్డి



దామరగిద్ద ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎ. వసంత

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 28 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్‌స్టేషన్‌లలో ఎస్సైల బదిలీలు కొనసాగు తున్నాయి. అందులో భాగంగా ఆదివారం ఉదయం దామరగి ద్ద నూతన ఎస్‌హెచ్‌ఓగా ఎస్సై ఎ.వసంత, మక్తల్ ఎస్‌హెచ్ ఓగా వై.భాగ్యలక్ష్మిరెడ్డిలు బాధ్యతలు తీసుకున్నారు. దామర గిద్ద ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఈమె ఇంతకు ముందు నారాయణపేట ఎస్పీ కార్యాలయం విఆర్ నుండి బదిలీపై దామ రగిద్దకు రావడం జరిగింది. ఇంతకు ముందు ఎస్‌హెచ్‌ఓగా విధులునిర్వర్తించిన ఎస్సై శ్రీనివాస్‌రావు, నారాయణపేట ఎస్పీ కార్యాలయం విఆర్‌కు బదిలీఅయ్యారు.మక్తల్ నూతన ఎస్‌హె చ్‌ఓగా ఎస్సై వై.భాగ్యలక్ష్మిరెడ్డి బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఇతను ఇంతకు ముందు మహబూబ్ నగర్ జిల్లా డిటిసి ట్రె నింగ్ సెంటర్ నుండి బదిలీపై మక్తల్‌కు రావడం జరిగింది ఇంతకుముందు ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వ ర్తించిన ఎస్సై పర్వతాలు నారాయణపేట ఎస్పీ కా ర్యాలయానికి బదిలీ అయ్యా రు.ఈసందర్భంగా నూతనబాధ్యతలు తీసుకున్న ఇద్దరుఎస్సైలు మాట్లాడుతూ మక్తల్,దామరగిద్ద మండల ప్రజ లకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కరించడం జరుగుతుందని,అత్యవసర సమయంలో ప్రజలు తమను సంప్ర దిం చాలని సూచించారు.అక్రమ వ్యాపారాలు చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలందరూ స్వచ్ఛందంగా తమను సంప్ర దించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా పోలీసులను నేరుగా సంప్రదించవచ్చని అన్నారు.

## మహబూబ్‌నగర్ పార్లమెంట్‌కు కాంగ్రెస్ అధికార ప్రతినిధుల కేటాయింపు





**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 28 ప్రభాతవార్త :** రానున్న లోక్‌సభ ఎన్నికల నే పథ్యంలో మహబూ బ్‌నగర్ పార్లమెంట్ కు ఇద్దరు టిపిసిసి అధికార ప్రతినిధు లను కేటాయించా రు. ఈ మేరకు టిపిసిసి అధ్యక్షుల అనుమతి మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. మహ బూబ్‌నగర్ పార్లమెంట్‌కు టిపిసిసి అధికార ప్రతినిధులు జహీర్ అఖ్తర్, కల్వసుజాత గుప్తలు లోక్‌సభ ఎన్నికలు ముగిసే వరకు ఆయా పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీలకు సంబంధించి వివిధ సమస్యలపై ఆ ప్రాంత నాయకులతో కలిసి ప్రతిరోజు పత్రికా సమావేశాలు నిర్వహించనున్నారు.

## శుభకార్యానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆల



**దేవరకద్ర,జనవరి 28 ప్రభాతవార్త:** దేవరకద్రలో ఆదివారం జరి గిన పేపర్ ఏజెంట్ కల్వనరేశ్ మనుమరాలి నాయకరణ మహో త్సవానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారిని ఆశ్వీర్వదించారు.ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్,దేవరకద్ర పీ ఏసిఎస్ అధ్యక్షుడు దోకూర్ నరేందర్‌రెడ్డి,నాయకులు కర్ణంరాజు, ఉప్పరిసత్యం,దొబ్బలి అంజనేయులు,గురుప్రసాద్,యూత్‌నా యకులు యుగేందర్‌రెడ్డి,చల్మారెడ్డి,రాధాకృష్ణ,జకి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**పెద్దమందడి,జనవరి 28,ప్రభాతవార్త :** పెద్దమందడి మండల కేంద్రంలో సింగిరెడ్డి దేవదాస్ (ఆటో) ఆకస్మిక మరణానికి గురి కావడం జరిగింది.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి,నిరుపేద కుటుంబానికి చెందిన దాసు కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో సర్పంచ్ వెంకటస్వామి స్కూల్ చైర్మన్ రవి,మాజీ జెడ్పి టిసి,వెంకటస్వామి,రాఘవేందర్,బుచ్చన్న,మరియు స్నేహితులు పాల్గొనడం జరిగింది.

## మక్తల్ నూతన ఎస్సైను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మక్తల్,జనవరి28 ప్రభాతవార్త:**మక్తల్ పిఎస్‌లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వై.లక్ష్మిరెడ్డిని మర్యాద పూర్వ కంగా కల సి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధ న్‌రెడ్డి, రహీంపటేల్,రంజిత్‌రెడ్డి,వల్లంపల్లి మధు,నీలగౌడ్, సం గంబండ గ్రామ సర్పంచ్ కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఎస్సై



**మక్తల్, జనవరి 28 ప్రభాతవార్త :** మండలంలో స్థానిక ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన భాగ్యలక్ష్మిరెడ్డి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే ఎస్సైతో మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అందరితో కలిసి మెలిసి క్రైమ్ రేట్ పెరగకుండా చూ డాలని వారికి సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు బోయ రవికు మార్, గొల్ల రాములు, ప్లాట్ల రాము ఉన్నారు.

## మంత్రి దామోదర రాజనరసింహను కలిసిన మంద



**ఇటిక్యాల, జనవరి 28 ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహను ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగ నాగర్‌కర్నూల్ మాజీ ఎంపి మంద జగన్నాథం కలిశారు. శనివారం మంత్రి దామోదర రాజనరసింహ అలంపూర్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు హాజరయ్యారు. అనివార్య కారణాల వల్ల మాజీ ఎంపి మంద జగన్నాథం హాజరు కాలేకపోవడంతో ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్ర వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజ నరసింహని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. ఇదే సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్,గద్వాల నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో తీసుకుపోవాలని కోరారు. అంతేకాక త్వరలో జరిగే ఎంపి ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టాననిర్ణయానికి కట్టుబడి పార్టీకోసం పనిచేయాలని మంత్రి సూచించినట్లు తెలిపారు.

## వాస్తవం ఉన్నందుకే ముఖం చాటేశారు..

**నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**



**చిన్నచింతకుంట, జనవరి 28 ప్రభాతవార్త :** సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లావంశీచంద్‌రెడ్డి డికె అరుణపై చేసిన ఆరోపణలలో వాస్తవం ఉన్నందుకే ముఖం చాటేశారని దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2019 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు మాజీ మంత్రి డికె అరుణ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో రూ. 15 కోట్ల ఇస్తేనే పోటీ చేస్తానని డిమాండ్ చేసిందని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లావంశీచంద్‌రెడ్డి చేసిన ఆరోపణల నేపథ్యంలో ఏదైనా రామాలయంలో బహిరంగ ప్రమాణానికి సిద్ధమని ఇరువురి మధ్య సవాళ్ళు, ప్రతిసవాళ్లు జరిగాయి. ఈ మేరకు ఆదివారం చల్లా వంశీచంద్‌రెడ్డి చెప్పిన సమయం కంటే ముందుగానే కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పట్టణంలోని రామాలయ దేవస్థానానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డికె అరుణ కోసం ఎదురుచూసిన రాకపోవడంపై అనుమానం వ్యక్తం చేశారు. ధర్మానికి,నీతికి, నిజాయితీకి నిలువెత్తు రూపం శ్రీరాముడని, అలాంటి ఈ పుణ్యక్షేత్రం వేదికగా సవాల్‌ను స్వీకరించకుండా పారిపోయారని ఇలాంటి నేతలు నీతులు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఆధారాలతో కూడిన ఆరోపణలు చేస్తే బాగుంటుందని ఆయన తెలిపారు. అసత్య ప్రచారాలను మానుకోవాలని లేనిపక్షంలో ప్రజా క్షేత్రంలో భంగపాటు తప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలపై మరోమారు అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోమని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతాప్, రహమతుల్లా పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సేవల విస్తరణకు కృషి..

**వట్టెం వెంకన్న సన్నిధిలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి**



**బిజినేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :** నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి వట్టెం వెంకటేశ్వరస్వామిని ఆదివారం దర్శించుకున్నారు. దేవస్థాన యజమాన్యం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం దేవస్థాన వ్యవస్థాపక సభ్యులు సందడి ప్రతాప్‌రెడ్డి, ఛైర్మన్ అనంత నరసింహారెడ్డి నిత్యాన్న ప్రసాద ట్రస్టు అధ్యక్షులు వాసా ఈశ్వరయ్యలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. జిల్లా వికాస తరంగిణి సభ్యులను, భక్తులనుద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగిస్తూ వట్టెం దేవస్థాన అభివృద్ధికి,జిల్లాలో ఆధ్యాత్మిక సేవల విస్తరణకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. అనంతరం దేవస్థాన అభివృద్ధి కమిటి సమావేశం సందడి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంత నరసింహారెడ్డి, వాసా ఈశ్వరయ్యలు దేవస్థాన అభివృద్ధికి పలు ప్రతిపాదనలు చేశారు. దేవస్థాన అభివృద్ధి కార్యక్రమాలు, ఆదాయ వ్యయాలపై సమీక్ష చేశారు. భక్తుల సౌకర్యార్థం పలు ప్రతిపాదనలకు సమావేశం తీర్మాణం చేసింది. కార్యక్రమంలో సందడి నరెందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా వికాస తరంగిణి సమన్వయకర్త బండారు రాజశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, హాకీం, మురళి, శ్రీరామ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సురెందర్‌రెడ్డి, మిడిదొడ్డి బుచ్చయ్య, వెంకట్‌రెడ్డి, చంద్రారెడ్డి, గుబ్బ సత్య, అమృతరెడ్డి పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం..

**ఆర్టీసీ బస్సును ఢీ కొన్న భారీ కంటైనర్**





**అలంపూర్,జనవరి 28,ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్సును రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ దాటుకుని ఓ భారీ కంటైనర్ ఢీ కొట్టింది.ఈ ఘటన జోగులంబా గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం ధర్మవరం స్టేజి సమీపంలో 44వ జాతీయ రహదారి పై ఆదివారం రాత్రి చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కర్నూలు వైపు వెళ్తున్న బనగానపల్లె డిపోకి చెందిన ఆర్టీసీ బస్సును డివైడర్ ను దాటుకుని హైదరాబాద్ వైపు వెళ్తున్న భారీ కంటైనర్ ఢీకొంది. అయితే ఈ ప్రమాదంలో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి.దీంతో తృటిలో పెను ప్రమాదం తప్పిందని బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.దాదాపు మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.



యాక్సిడెంట్ జరగడంతో హైవే పై నిలిచిన వాహనాలు

# చదువులమ్మ చెట్టు నీడలో పూర్వ విద్యార్థులు..

**మహత్తరంగ పాలెం విద్యా సంస్థల వజ్రోత్సవాలు.. 60 సంవత్సరాల పాలెం పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

**బిజినేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము చదువులమ్మ చెట్టు నీడలో అన్నట్లుగా పాలెం పూర్వ విద్యార్థుల వజ్రోత్సవ వేడుకలు మహత్తరంగ సాగాయి. పాల్గొన్న పాలెం పూర్వ విద్యార్థులు సంతోషాలు, మానసిక ఉల్లాసాలతో కలివిడిగా తిరిగిన విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. బిజినేపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కన్నుల పండుగగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం అనూహ్యంగా అధిక సంఖ్యలో పాల్గొనడం గొప్ప విషయమని అన్నారు. మా తండ్రి కె. దామోదర్‌రెడ్డి కళాశాలకు గతంలో అభివృద్ధికి సహకరించారని గుర్తు చేశారు. విద్యాభివృద్ధికి నా వంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు. పాలెం వెంకన్న జనంతో నడుస్తూ మాట్లాడుతూ పాలెం అభివృద్ధి కోసం దివంగత సుబ్బయ్య రూపంలో ఈ నేలపై తిరిగాడని ఎమ్మెల్యే అన్నారు. 1963లోనే పాలెం గ్రామం విద్యా సంస్థలకు నెలవు కావడం ఎంతో గొప్ప విషయమని చెప్పారు. నాడు పాలెం అంటే చదువని చదువంటే పాలెం అన్న కీర్తి నాలుగు దిశలా వ్యాపించడం అభినందనీయమన్నారు. యుజెసి సెక్రెటరీ మనీష్ జోషి మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల దేశస్థాయిలోనే మంచి గుర్తింపు వచ్చే విధంగా విద్యార్థులు ముందుకు తీసుకువెళ్తున్నారని విద్యార్థులను అభినందించారు. ఈ కళాశాలకు విద్యాభివృద్ధి తోడ్పాటుకు నా వంతు సహకారంగా సేవలందిస్తానని హామీ ఇచ్చారు. పాలెం కళాశాలకు ఆటానమస్ గుర్తింపుకు సహకరిస్తానని అన్నారు. పాలమూరు వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ లక్ష్మీకాంత్ రాథోడ్ మాట్లాడుతూ ఈ కళాశాలలకు పిజి డిగ్రీ కోర్సులు, బీఈడీ ఇంటిగ్రేటెడ్ కోర్సు అనుమతికి సహకరిస్తానని అన్నారు. ఆలయ ఛైర్మన్ జున్నా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ చదివిన పూర్వ విద్యార్థులు కళాశాల విద్యాభివృద్ధితో పాటు శ్రీ అలివేలు మంగ వెంకటేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి తోడ్పాటు కావాలని విద్యార్థులను కోరారు. పూర్వ విద్యార్థుల నాయకులు డా. అనుపటి మల్లికార్జున్ మాట్లాడుతూ ఈ కళాశాల విద్యాభివృద్ధికి దేవాలయ అభివృద్ధికి ఇక్కడ చదివిన ప్రతి విద్యార్థి తమ వంతు సహకారాన్ని అందిస్తూ ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఇక్కడ చదివి విద్యార్థులు దేశ విదేశాలలో మంచి గుర్తింపు ఉన్నటువంటి శాఖలలో స్థిరపడ్డారని గుర్తు చేశారు. ఇక్కడ ఉన్న ప్రాథమిక విద్యనుండి డిగ్రీ, మాస్టర్ డిగ్రీ, ఓరియంటల్ కళాశాలలు ఇతర విభాగాలను తరలించకుండా పూర్వ విద్యార్థులందరు కూడా కాపాడాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో దేశస్థాయిలో గుర్తించి, ఈ ప్రాంతంలో చదివిన విద్యార్థులకు ఉపాధి, ప్రత్యేక శిక్షణలు, పలు రంగాలలో అభివృద్ధి చెందే విధంగా పూర్వ విద్యార్థులు చూడాల్సిన బాధ్యత ఉందని కోరారు. కార్యక్రమంలో 60 సంవత్సరాలుగా చదివిన పూర్వ విద్యార్థులు సామూహికంగా చదివిన ఉపాధ్యాయులతో స్మృతులు గుర్తుండే విధంగా ఫోటోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఆర్జెడి డిఎస్ఆర్ రాజేందర్‌సింగ్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి, ఓరియంటల్ ప్రాచర్య కళాశాల ప్రధానాచార్యులు కృష్ణయ్య, శ్రీరంగాచార్యులు, డా. మోహన్‌రెడ్డి, రాఘవేంద్రరావు, వెంకటేశ్వర్‌రావు, పూర్వ విద్యార్థుల అధ్యక్షులు, కార్యదర్శులు వి. బుడ్డయ్య, మోహన్‌బాబు, మండల పరిషత్ అధ్యక్షులు పి. శ్రీనివాస్‌గౌడ్, గ్రామ సర్పంచ్ గోవిందు, లావణ్య నాగరాజు, శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయం ఛైర్మన్ జున్నశేఖర్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థినీ, విద్యార్థులు, మూడు వేలకు పైగా అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు



సమావేశానికి హాజరైన పూర్వ విద్యార్థులు



సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు

## రాజకీయ లబ్దికోసమే చల్లా చిల్లర రాజకీయాలు..

**బిజెవైఎం ఆధ్వర్యంలో రామాలయం శుద్ధి**



ఆలయాన్ని శుద్ధి చేస్తున్న బిజెపి నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 28 ప్రభాతవార్త :** బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ శ్రీరామునిపై ప్రమాణం చేయడాన్ని ఖండిస్తూ ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని చేయడం జరిగిందని కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బిజెవైఎం ఆధ్వర్యంలో టీచర్స్ కాలనీలోని రామాలయాన్ని శుద్ధి చేసిన బిజెపి నాయకులు. అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని బహిష్కరించిన కాంగ్రెస్ పార్టీనాయకులు రామాలయంలోకి రావడం వల్ల ఆలయం అపవిత్రం అయిందని అందుకే ఆలయాన్ని శుద్ధి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం బిజెపి రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్ పద్మజరెడ్డి మాట్లాడుతూ రాజకీయ లబ్ది పొందేందుకు కాంగ్రెస్ పార్టీ నేత చల్లా వంశీచంద్‌రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒక మహిళపైన నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజరెడ్డి మండిపడ్డారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలోని అగ్ర నాయకులపైన అసత్య ప్రచారాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. డికె అరుణ స్వభావం ఏంటో పాలమూరు ప్రజలకు తెలుసని అన్నారు. మీ జూటా మాటలు నమ్మే పరిస్థితిలో పాలమూరు ప్రజలు లేరని శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవర్ధన్‌రెడ్డి, అంజయ్య, జిల్లా యువమోర్చా అధ్యక్షులు కిరణ్‌కుమార్‌రెడ్డి, మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ సాహితిరెడ్డి, బిజెపి టౌన్ ప్రెసిడెంట్ నారాయణ, యువమోర్చా టౌన్ ప్రెసి డెంట్ నవీన్‌రెడ్డి, ఓబిసి ప్రెసిడెంట్ ప్రవీణ్‌కుమార్, మహిళా మోర్చా నాయకులు యువమోర్చా కోశాధికారి శివారెడ్డి, హరికృష్ణ, ప్రవీణ్, ఉదయ్,గోవింద్‌నాయక్,అభిషేక్,లింగంతదితరులుపాల్గొన్నారు.

**హైదరాబాద్‌కు సమాంతరంగా మహబూబ్‌నగర్‌ను**

## అభివృద్ధి చేశాం:మున్సిపల్ మాజీ ఛైర్మన్ నర్సిములు



సమావేశంలో మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 28 ప్రభాతవార్త :** మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మహబూబ్‌నగర్ పురపాలిక అభివృద్ధికి పని చేశానని, గతంలో కాంగ్రెస్ పార్టీ పురపాలికలో అధికారంలో ఉన్న సమయంలో ఇంత అభివృద్ధి ఉందా అని మున్సిపల్ మాజీ ఛైర్మన్ నర్సిములు ప్రశ్నించారు. మహబూబ్‌నగర్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కి సమాంతరంగా మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేశాడని చెప్పారు. డమ్మీ ఛైర్మన్ అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తన గురించి మాట్లాడుతున్నాడని, రాత్రికి రాత్రి పార్టీలు మారే మీరు తనపై విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. బిసి అయిన తాను ఛైర్మన్‌గా ఉండకూడదా అని ప్రశ్నించారు. అవినీతికి అవకాశం లేకుండా పని చేశానని, బిసిలని అవమానించే విధంగా మాట్లాడితే సంఘాలు ఊరికే ఉండవని జాగ్రత్త అని హెచ్చరించారు. మీలా రాజకీయ చేయనదుకు నేను డమ్మీనా అసలు ఎన్నం పార్టీలో డమ్మీగా మారిన విషయం గుర్తించాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులు ఒక్కొక్కరు ఒక్కో డిపార్టుమెంట్ పంచుకుని పని చేస్తున్నారని మాజీ మంత్రి అభివృద్ధికి నిధులు తీసుకువస్తే పనులు ఆపిన ఘనత మీదని దూషించారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌కు వ్యతిరేకంగా ఓటు వేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు పది లక్షలు ఇస్తామని ఆఫర్ ప్రకటించినట్లు కౌన్సిలర్‌లు చాలామంది తనతో చెప్పారని గుర్తు చేశారు. తాము మా కౌన్సిలర్‌లని యాడికి తీసుకుపోలేదని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అంటున్నారని, మరి విజయవాడ తీసుకెళ్లింది ఎవరు? నవాబ్‌పేట తోటలో మీరే స్వయంగా మీటింగ్ పెట్టింది ఎవరని ప్రశ్నించారు. నాలుగేళ్లు తనకు ఛైర్మన్‌గా అవకాశం ఇచ్చిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు కౌన్సిలర్‌లకు, బిఆర్ఎస్ పార్టీకి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ముడా మాజీ ఛైర్మన్ గంజి వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే మండల సర్వసభ్య సమావేశం..

**వెల్దండ,జనవరి 28 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్ అధ్యక్షతన సోమవారం ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హజరవుతున్నారని, మండల శాఖ అధికారులు తమ తమ పూర్తి నివేధికలతో సమావేశానికి హజరు కావాలని, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సకాలంలో సమావేశానికి చేరుకోవాలన్నారు.

## మృతుడి కుటుంబానికి పలువురి ఆర్థిక సాయం..



**రాజాపూర్,జనవరి 28 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన చారకొండ కృష్ణయ్య ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాజాపూర్ అయ్యప్ప సేవా సమితి సభ్యులు మృతుడి అంత్యక్రియల నిమిత్తమై 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే జడ్చర్లఎమ్మెల్యే జనుంపల్లి అనిరుద్ రెడ్డి కాంగ్రెస్‌పార్టీ నాయకుల ద్వారా రూ.5వేల ఆర్థికసహాయం అందజేశారు. అంతకు ముందు భారత రాష్ట్ర సమితి యువ నాయకులు చించోడు అభిమన్యురెడ్డి తన యువసేన సభ్యుల ద్వారా రూ.5వేల సహాయం అందించారు. సహాయం అందజేసిన వారిలో పలు పార్టీల నాయకులు, యువకులు ఉన్నారు.


## ఢిల్లీలో తెలంగాణ అధికార ప్రతినిధిగా మల్లురవి నియామకం హర్షణీయం

**మల్లురవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి హాజరైన మండల నాయకులు**



**బాలానగర్,జనవరి 28 ప్రభాతవార్త :** ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా.మల్లురవి నియామకం ఎంతో హర్షణీయమని పలువురు కాంగ్రెస్‌పార్టీనాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఈమేరకు మాజీకాంగ్రెస్‌పార్టీ ప్రెసిడెంట్ ఆదిరమణారెడ్డి, నందమూని దత్తాత్రేయ,గుండెడ్ సర్పంచ్ నరసింహారెడ్డి, చిన్నరేవల్లి గౌతమ్‌రెడ్డి,ఆదిత్యరెడ్డి,మురళీధర్‌రెడ్డి,చింతకుంట తండా సర్పంచ్ రేణుక భాస్కర్‌నాయక్ తదితర నాయ కులు మల్లురవి ప్రమాణస్వీకార కార్యక్రమానికి తరలివెళ్లడం జరిగిందని తెలిపారు.ఈసందర్భంగా మల్లురవిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని వెల్లడించారు. ఎంతో రాజకీయ అనుభవజ్ఞులు, ఎన్నో పదవులు చేపట్టిన డా. మల్లురవి ఢిల్లీలో అధికార ప్రతి నిధిగా నియామకం కావడం జడ్చర్ల నియోజకవర్గానికి కాకుండా ఉమ్మడి పాలమూరు జిల్లాకే గర్వకారణం అని వారు అభిప్రాయపడ్డారు.

## ఉత్తమ అవార్డు పురస్కారం..



**కొత్తకోట,జనవరి 28,ప్రభాతవార్త :** మదనపురం తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న శాంతమ్మకు ఉత్తమ పురస్కార అవార్డు రావడంతో ఆదివారం కొత్తకోట పట్టణంలో వార్డెన్ బెనర్జీ ఆధ్వర్యంలో శాంతమ్మను శాలువతో ఘనంగా సన్మానించారు.వెళ్ళ తరబడి విధులు నిర్వహిస్తున్న ఆమె సేవలను ప్రభుత్వం గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్,ఎస్పీ,వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగిందని అందుకు అభినందిస్తూ సన్మానం కార్యక్రమం నిర్వహించినట్లు బెనర్జీ తెలిపారు.నా విధులను గుర్తించి అవార్డు అందజేసిన జిల్లా కలెక్టర్,ఎస్పీ,ఎమ్మెల్యేకు అలాగే నాకు ఈ చిరు సన్మాన కార్యక్రమం నిర్వహించిన అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస న్న,ప్రవీణ్ కుమార్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులు కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**బిజినేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :** మహనీయులు కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వారిబాటలో నడిచి గ్రామ స్వరాజ్యాలను సాధించుకుందామని ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి కోరారు. శాయన్‌పల్లి గ్రామంలో 16 లక్షలతో నూతనంగా నిర్మించిన సావిత్రిబాయి జ్యోతిబాపూలే డా.బిఆర్ అంబేద్కర్ గ్రామ సచివాలయం పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే రాజేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఇందిరమ్మ రాజ్యం ఇచ్చే ప్రతి పథకాన్ని పేదవాడికి అందే విధంగా కృషి చేస్తానని చెప్పారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అప్పుడే గ్రామాలు అభివృద్ధివైపు అడుగులు వేయగలుగుతాయని చెప్పారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు, పల్లెలు అభివృద్ధి సాధిస్తే దేశం, రాష్ట్రం అభ్యున్నతి సాధిస్తుందన్నారు. గ్రామ స్వరాజ్యమే నా ఆశయం అని జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయపడ్డారని ఆయన ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోతుందని చెప్పారు. మహనీయులు ఆశించిన మేరకు పాలన సాగుతోంది. ప్రభుత్వ సేవలను ప్రజల చెంతకే తీసుకువెళ్లేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ఉండేలా చూస్తామని చెప్పారు. మహాత్ముడు కన్న కలలకు ప్రతిరూపాలుగా గ్రామ పంచాయతీలుగా ఆవిర్భవించాయి. గ్రామ స్వరాజ్యాన్ని ప్రజలకు చేరువ చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం గ్రామ పంచాయతీలను తీసుకువచ్చిందన్నారు. సర్పంచ్ మస్కూరి అవంతి శంకర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణ డా.బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అట్టడుగు వర్గాలకు సైతం సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ప్రజల జీవన విధానంలో మార్పులు, స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు, సామాజిక భద్రతతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆశిస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గ్రామ పంచాయతీ తరపున ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి తూమ్ హరిచరణ్‌రెడ్డి, ఎంపిడిఓ కృష్ణయ్య, ఎంపిడిఓ రాములునాయక్, పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ వెంకట్‌స్వామి, దస్తగిరి, సర్పంచ్‌లు సుదర్శన్‌గౌడ్, అమృతరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య, నగేష్, మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది



ఎమ్మెల్యేకు తన చిత్రపటాన్ని అందిస్తున్న గ్రామస్తులు

